ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 29.10.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో కొత్తగా నియమితులైన 51 వేలకు పైగా యువతకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నియామక పత్రాలను పంపిణీ చేశారు.
2. 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో జెండా ఊపి ప్రారంభించారు.
3. తెలంగాణలోని ICRISAT - షేర్-ఇ-కాశ్మీర్ వ్యవసాయ శాస్త్ర సాంకేతిక విశ్వ విద్యాలయం సహకారంతో జమ్మూ కాశ్మీర్‌లో చలిని తట్టుకోగల జొన్న పంట సాగును ప్రయోగాత్మకంగా ప్రారంభించింది.
4. అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో ఈరోజు జరిగే మహిళల 3వది, చివరి ఒకరోజు క్రికెట్ అంతర్జాతీయ మ్యాచ్‌లో భారత్ - న్యూజిలాండ్‌తో ఆడుతుంది.

------

**REV PM-ROZGAR (EARLY)**

వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో కొత్తగా నియమితులైన యువతకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు 51 వేలకు పైగా నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ప్రధానమంత్రి - దేశంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, యువతకు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా 40 ప్రాంతాల్లో రోజ్‌గార్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆకాశవాణి ప్రతినిధి తెలియచేశారు. వివిధ మంత్రిత్వ

శాఖలు, విభాగాలలో కేంద్ర ప్రభుత్వంలో కొత్తగా నియమితులైన రిక్రూట్‌మెంట్‌లు కర్మయోగి ప్రారంభం ద్వారా ప్రాధమిక శిక్షణ పొందే అవకాశం ఉంటుంది. ఈ ఆన్‌లైన్ మాడ్యూల్ iGOT కర్మయోగి పోర్టల్‌లో అందుబాటులో ఉంది. దీనిలో 1400 ఇ-లెర్నింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

- ఎన్ ఎస్ డి

## DAY. RUN FOR UNITY

న్యూఢిల్లీలోని మేజర్ ధ్యాన్ చంద్ నేషనల్ స్టేడియంలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు జెండా ఊపి ప్రారంభించారు. 1875 అక్టోబర్ 31న జన్మించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హోంమంత్రి - యూనిటీ రన్ అనేది దేశ ఐక్యతకు సంబంధించిన తీర్మానం మాత్రమే కాదని, ఇప్పుడు ఏక్ తా పరుగు వికసిత్ భారత్‌కు ప్రతిరూపంగా మారిందని అన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ షా - విభిన్నమైన సంస్థానాలను ఏకీకృతం చేయడంలో సర్దార్ పటేల్ కీలక పాత్ర పోషించారని అన్నారు. గుజరాత్‌లో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహాన్ని నెలకొల్పడం ద్వారా సర్దార్ పటేల్ స్మృతి చిహ్నాన్ని సజీవంగా ఉంచేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషి చేశారని అన్నారు.

కేంద్ర మంత్రులు మన్సుఖ్ మాండవ్య, మనోహర్ లాల్, నిత్యానంద్ రాయ్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రన్ ఫర్ యూనిటీలో దాదాపు ఎనిమిది వేల మంది రన్నర్లు పాల్గొన్నారు.

## NT PM DHANVANTARI JAYANTI

ధన్వంతరి జయంతి, 9వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఈరోజు న్యూఢిల్లీలో దాదాపు 12 వేల 850 కోట్ల రూపాయల విలువైన ఆరోగ్యరంగ బహుళ ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించి శంకుస్థాపన చేయనున్నారు. ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్

ఆరోగ్య యోజనకు ప్రధాన అనుబంధంగా 70 ఏళ్లు , అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వృద్ధులందరికీ ఆరోగ్య కవరేజీ విస్తరణను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. పంచకర్మ ఆసుపత్రి, ఔషధాల తయారీకి సంబంధించిన ఆయుర్వేద ఫార్మసీ, స్పోర్ట్స్ మెడిసిన్ యూనిట్, సెంట్రల్ లైబ్రరీ, ఐటి , స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్ , 500 సీట్లతో కూడిన మన దేశ మొదటి అఖిల భారత ఆయుర్వేద ఫేజ్ II ఇన్ స్టిట్యూట్ ని ఆయన ప్రారంభిస్తారు. మధ్యప్రదేశ్‌లోని మందసార్, నీముచ్ , సియోనిలలో మూడు వైద్య కళాశాలలను కూడా ఆయన ప్రారంభిస్తారు. హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్, పశ్చిమ బెంగాల్‌లోని కళ్యాణి, బీహార్‌లోని పాట్నా, ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్, మధ్యప్రదేశ్‌లోని భోపాల్, అస్సాంలోని గౌహతి , న్యూఢిల్లీలోని ఎయిమ్స్ లో పలు సౌకర్యాలు, సేవల విస్తరణలను ఆయన ప్రారంభిస్తారు.

## PM-DHANTERAS

ధన్‌తేరస్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ధన్వంతరి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితం ఎల్లప్పుడూ మంచి ఆరోగ్యం, ఆనందం, శ్రేయస్సుతో నిండి ఉండాలని మోదీ ఆకాంక్షించారు.

### TELANGANA-J&K

తెలంగాణలోని ICRISAT, షేర్-ఇ-కాశ్మీర్ వ్యవసాయ శాస్త్ర సాంకేతిక విశ్వవిద్యాలయం సహకారంతో జమ్మూ కాశ్మీర్‌లో చలిని తట్టుకోగల జొన్న పంట సాగును ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. జమ్మూ కాశ్మీర్‌లో ఈ కొత్తరకం జొన్న పంట వచ్చే ఏడాది  చేతికి వస్తుంది. ధాన్యం, మేత రెండింటినీ అందించే ద్వంద్వ ప్రయోజన జొన్న రకాలను ప్రోత్సహించడంపై తమ భాగస్వామ్యం దృష్టి సారించిందని ICRISAT ఒక ప్రకటనలో తెలిపింది. ఈ జొన్న రకంతో ఆహారం, పశుగ్రాసం రెండింటినీ అందించడం లక్ష్యంగా కలిగి ఉన్నాయి. ప్రస్తుతం ఈ ప్రాంతం 40 శాతం పశుగ్రాసం కొరతను ఎదుర్కొంటోంది.

ICRISAT పరిశోధనా విభాగం డిప్యూటీ డైరెక్టర్ జనరల్, డాక్టర్ స్టాన్‌ఫోర్డ్ బ్లేడ్ మాట్లాడుతూ, ICRISAT చిన్న కమతాలు కలిగిన రైతులకు , విస్తృత వ్యవసాయ రంగానికి ప్రయోజనం చేకూర్చే స్థిరమైన పరిష్కారాలను కనుగొనేందుకు ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ విధానంలో కొత్త రకాలు హెక్టారుకు 50 టన్నుల వరకు దిగుబడిని అందిస్తాయని, అధిక పోషక విలువలతో పాటు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఉంటాయని తెలిపారు. ఈ కొత్త రకాలను సాగు చేయడం వల్ల పశువుల ఉత్పాదకత మెరుగుపడుతుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పెంపొందించవచ్చని, అట్టడుగు వర్గాలకు, ప్రత్యేకించి చిన్నకారు రైతులు, భూమిలేని కూలీలు తమ జీవనోపాధి కోసం పశుపోషణపై ఆధారపడి జీవిస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు.

**PM-KARTIK ORAON**

ఆదివాసీ నాయకుడు కార్తీక్ ఓరాన్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఆయనకు నివాళులర్పించారు. గిరిజన సంఘం హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఓరాన్ గొప్ప నాయకుడని మోదీ కొనియాడారు. ఆదివాసీ సంస్కృతిని కాపాడేందుకు కార్తీక్ ఓరాన్ పోరాడారని, అణగారిన వర్గాల సంక్షేమానికి ఆయన చేసిన కృషి దేశప్రజలకు స్ఫూర్తిదాయకమన్నారు.

**GOYAL - SAUDI VISIT**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈరోజు నుంచి రెండు రోజులపాటు సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకోవడం, భారత్ , సౌదీ అరేబియా మధ్య వాణిజ్యం, పెట్టుబడులు , ఆర్థిక సహకారంలో కొత్త మార్గాలను అన్వేషించడం లక్ష్యంగా ఉంది. గోయల్ రియాద్‌లో జరిగే 8వ విడత భవిష్యత్ పెట్టుబడి కార్యక్రమం సమావేశంలో కూడా పాల్గొంటారు. సౌదీ అరేబియాలోని కీలక మంత్రులతో పీయూష్ గోయల్ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించి ఇంధన పరివర్తన,

డిజిటల్ పరివర్తన , వాణిజ్య సౌలభ్యం లో సహకారం మొదలైన అంశాలపై చర్చిస్తారు. వ్యవసాయం, ఆహార భద్రత, ఇంధనం, సాంకేతికత, మౌలిక సదుపాయాల వంటి రంగాలపై దృష్టి సారించి, భారతదేశం-సౌదీ వ్యూహాత్మక భాగస్వామ్య మండలి క్రింద ఆర్థిక పెట్టుబడి కమిటీ 2వ మంత్రివర్గ సమావేశానికి గోయల్ సహ-అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు.

## INDIA - NZ WOMEN CRICKET

అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో ఈరోజు జరిగే మహిళల 3వ, చివరి వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో భారత్ న్యూజిలాండ్‌తో ఆడుతుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమవుతుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని జట్టు మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ప్రస్తుతం 1-ఒక్కొక్కటితో సమంగా ఉన్నందున ఈ మ్యాచ్ గెలవాలసే పట్టుదలతో ఉంది.

- ఎస్ ఎస్ డి

## WOMEN HOCKEY

రాబోయే మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ 2024 కోసం హాకీ ఇండియా 18 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. ఈ టోర్నమెంట్ నవంబర్ 11 నుండి 20 వరకు బీహార్‌లోని రాజ్‌గిర్ హాకీ స్టేడియంలో జరగనుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్‌కు మిడ్‌ఫీల్డర్ సలీమా టెటె నాయకత్వం వహిస్తుండగా, ఫార్వర్డ్ నవనీత్ కౌర్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. టోర్నమెంట్ ప్రారంభ రోజున మలేషియాతో భారత్ ఆడిన తర్వాత చైనా, జపాన్, కొరియా, థాయ్‌లాండ్‌లతో మ్యాచ్‌లు ఆడుతుంది.

- ఎస్ ఎస్ డి

**REV PM-ROZGAR (EARLY)**

Prime Minister Narendra Modi today distributed more than 51 thousand appointment letters to newly appointed youths in various government departments and organizations. Speaking through video conferencing, the Prime Minister said, efforts are underway to provide permanent government jobs to youths. He said the government is committed to provide employment opportunities to the country's youth.

**(S/B- PM)**

Our correspondent reports that the Rozgar Mela is being organized at 40 locations across the country. Newly appointed recruits joining the Central Government across various Ministries and Departments will have the opportunity to undertake foundational training through Karmayogi Prarambh. This online module is available on the iGOT Karmayogi portal. Over one thousand 400 e-learning courses are available, which will equip recruits with essential skills to serve in their roles effectively and work towards building a Viksit Bharat.

**<><><> Dipendra/ph/Bhupendra/1054**

**PM-KARTIK ORAON**

Prime Minister Narendra Modi today paid tribute to the tribal leader Kartik Oraon on his birth centenary. In a social media post, Mr. Modi lauded Oraon as a great leader, who dedicated his life for the rights of the tribal community. He said that Kartik Oraon fought to protect the tribal culture and identity and his contribution for the welfare of the deprived will inspire the countrymen.

**<><><>SUMIT/BHUPENDRA/1048HRS**

**DAY. RUN FOR UNITY**

Union Home Minister, Amit Shah flagged off the 'Run for Unity' at Major Dhyan Chand National Stadium in New Delhi this morning. The event is being organized to mark the birth anniversary of Sardar Vallabhbhai Patel who was born on 31st of October 1875.

Speaking on this occasion, the Home Minister said, Unity Run is not just a resolution for the unity of the country, now the Unity Run has also become a resolution for a Viksit

Bharat. Remembering the contributions of Sardar Vallabhbhai Patel, Mr. Shah said Sardar Patel played a pivotal role in unifying the diverse princely states to form a united country.

**(Byte- Amit Shah in GNR Mail)**

Mr. Shah raised question over delaying the conferment of Bharat Ratna to Sardar Patel saying that unfortunate attempts were made to forget Sardar Patel for years. He said, Prime Minister Narendra Modi has worked to keep the memory of Sardar Patel alive by installing the world's tallest statue in Gujarat. The Home Minister said that the Unity for Run is being organized for the unity and integrity of the country. He added that the government has decided to organize the event today instead of Thursday because of Diwali. Union Ministers Mansukh Mandaviya, Manohar Lal, Nityanand Rai, and Delhi LG VK Saxena were also present during the flagging off ceremony. Around eight thousand runners have participated in the Run for Unity. Talking to Akashvani News, one of the participants Ayushi Kapoor said that Run for Unity plays an important role in uniting the people and she is very excited to participate in this event.

**(S/B- Ayushi Kapoor in GNR Mail)**

**PM-DHANTERAS**

Prime Minister Narendra Modi today greeted the people on the occasion of Dhanteras. In a social media post, Mr Modi wished that everyone’s life will always be filled with good health, happiness, and prosperity with the blessings of Lord Dhanvantari.

**<><><>SUMIT/BHUPENDRA/1022HRS**

**TELANGANA-J&K**

The International Crops Research Institute for the Semi-Arid Tropics -ICRISAT, in collaboration with the Sher-e-Kashmir University of Agricultural Sciences and Technology (SKUAST) has held advanced on-farm trails of cold-tolerant sorghum in Jammu and Kashmir. The new sorghum varieties will be released in Jammu and Kashmir next year. This marks the first successful adaptation of this dryland crop to the region’s temperate climate. The ICRISAT in a release said the partnership focused on

promoting dual-purpose sorghum varieties that provide both grain and forage. These varieties aim to enhance food, feed, and fodder security, addressing the critical feed supply-demand gap in the region's animal husbandry sector. Currently, the region is facing a 40 per cent fodder deficit. Deputy Director General-Research of ICRISAT, Dr Stanford Blade, said the initiative reflects ICRISAT's commitment to delivering demand-driven innovations. He said the partnership has allowed them to co-develop sustainable solutions that benefit smallholder farmers and the broader agricultural sector. He further said the new varieties offer high biomass production of up to 50 tons per hectare and are adaptable to local conditions besides having high nutritional value. He opined that the cultivation of these new varieties can improve livestock productivity and enhance the rural economy, directly benefiting marginalised communities, especially smallholder farmers and landless labourers dependent on animal husbandry for their livelihoods.

**MS LAKSHMI/HYDERABAD/MAIL/0756**

**INDIA-PALESTINE ASSISTANCE**

India has dispatched the second tranche of assistance, comprising 30 tons of medical supplies including essential life-saving and anti-cancer drugs as humanitarian assistance for the people of Palestine. In a social media post today, External Affairs Spokesperson Randhir Jaiswal said, India's support to the people of Palestine continues and 30 tonnes of medical supplies have been dispatched. On 22nd of this month, India had dispatched the first tranche of assistance, comprising 30 tons of medicine and food items. The assistance was sent through the United Nations Relief and Works Agency (UNRWA) for Palestine refugees.

**<><><> Bhupendra/1104**